




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
అక్టోబరు 8, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఈ దశలో జోక్యం చేసుకోలేం

గ్రూప్-1 నియామకాల వివాదంపై సుప్రీంకోర్టు ధర్మాసనం

## ప్రజల జీవితాల్లో మార్పే లక్ష్యం



ఈ గొప్ప దేశానికి సేవ చేయటం నా అదృష్టం

గత 11 ఏళ్లలో దేశంలో గొప్ప మార్పు తీసుకొచ్చాం

ప్రధాని నరేంద్రమోదీ వెల్లడి.. ఎక్స్‌లో వరుస పోస్టులు

ప్రభుత్వాధినేతగా 25వ సంవత్సరంలోకి



## టూరిస్ట్ బస్సుపై విరిగిపడ్డ కొండచరియలు.. 15 మంది మృతి



## అడ్లూరి X పొన్నం

నేటిలోగా పొన్నం క్షమాపణ చెప్పాలని అడ్లూరి అల్టిమేటం

లేదంటే ఖర్గే, సోనియా, రాహుల్‌ను కలుస్తానని హెచ్చరిక

మంగళవారం వైరల్ అయిన 'లక్ష్మణ్‌కుమార్ వీడియో'

ఆ వీడియోలో ఘాటు వ్యాఖ్యలు చేసిన మంత్రి

అడ్లూరి లక్ష్మణ్‌పై పొన్నం
వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు

హైదరాబాద్: రాష్ట్రంలోని ఇద్దరు మంత్రుల మధ్య మాటల వివాదం చినికిచినికి గాలివానగా మారుతోంది. ఒక మంత్రి.. మరో మంత్రిని ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు రావడం, బాధిత మంత్రి..ఆ వ్యాఖ్యలపై క్షమాపణలకు డిమాండ్ చేయడం, అవసరమైతే పార్టీ అధిష్టానం పెద్దల్ని కలుస్తానంటూ హెచ్చరించడం దుమారం రేపుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యంతరకర పదజాలం ఉపయోగించారన్నది ఆరోపణ. కాగా దీనిపై మంత్రి లక్ష్మణ్‌కుమార్ స్పందించకపోవడంతో వివాదం సద్దుమణిగినట్టేనని అందరూ

(మిగతా 2వ పేజీలో)

## 42% పై ఏం చేద్దాం?

బీసీ రిజర్వేషన్ల జీవోను
ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ప్రభుత్వం

హైకోర్టులో సమర్థ వాదనలు వినిపించేలా కార్యాచరణ

సానుకూలంగా వస్తే ఎన్నికలకు..

ప్రతికూలంగా వస్తే సుప్రీంకోర్టుకు

హైకోర్టు సానుకూల తీర్పుపై ఎవరైనా సుప్రీంకు వెళితే
అక్కడ బలమైన వాదనలు విన్పించాలని నిర్ణయం

ఏజీ, అభిషేక్ మను సింఘ్వీతో మాట్లాడిన ముఖ్యమంత్రి



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం మూడంచెల వ్యూహంతో ముందుకెళ్లనుంది. ఇప్పటికే సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా అనుసరించిన వ్యూహాన్ని అమలు చేయాలని, బుధవారం హైకోర్టులో విచారణ సందర్భంగా సమర్థమైన వాదనలు వినిపించాలని నిర్ణయించింది. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తే యథా విధిగా ఎన్నికలకు వెళ్లిపోవాలని, ప్రతికూలంగా వస్తే వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించి నట్టు తెలిసింది. అదే విధంగా కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇస్తే మళ్లీ కొందరు సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశముంది కాబట్టి.. అక్కడ కూడా బలమైన వాదనలను వినిపించడం ద్వారా ఎట్టి పరిస్థితుల్లో ఈ జీవో అమలయ్యేలా చూడటం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం.

### సీఎం కీలక భేటీ

బీసీ రిజర్వేషన్ల జీవోపై బుధవారం హైకోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

(మిగతా 2వ పేజీలో)



## సమ్మక్క వర్శిటీకి రూ.800కోట్లు

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
కార్యక్రమంలో పాల్గొన్న
కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి

హైదరాబాద్ : దేశంలో అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క-సారక్క ఏర్పాటవుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. రూ.800 కోట్ల రూపాయలు విడుదల చేయనున్నట్లు ఆయన చెప్పారు. గిరిజన భాషలైన కోయ, బంజారా, గోండుతో రూపొందించిన లోగోను మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం ఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)



## హైదరాబాద్‌లో భారీ వర్షం

పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం కుండపోత

ఉక్కపోత నుంచి నగరవాసులకు ఊరట, కానీ ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు

కోఠి, ఖైరతాబాద్, లక్డీకాపూల్ ప్రాంతాల్లో కుండపోత వాన

రోడ్లపై భారీగా నిలిచిన నీరు, గంటల పాటు స్తంభించిన వాహనాలు

గచ్చిబౌలి, అమీర్‌పేట్‌లో ఓ మోస్తరు వర్షపాతం నమోదు

## నల్లగొండలో మైనర్ బాలిక అనుమానాస్పద మృతి



## రెండేళ్లలో తుమ్మిడిహట్టి

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులు పూర్తి చేయడమే లక్ష్యం

నీటిపారుదల, పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్



హైదరాబాద్ : డిసెంబర్ 2027 నా టికి తుమ్మిడిహట్టి, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులు పూర్తి చేయడమే లక్ష్యం అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రా జెక్టులను పూర్తి చేయడంపై అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టులో తుమ్మడిహట్టి భాగాన్ని మొదటి అంశంగా తీసుకుంటూ ఇం జనీరింగ్ బృందాలు రెండు ప్రత్యామ్నాయ కాలువ మార్గాలను పరిశీలిస్తున్నాయని, ఏ మార్గాన్ని ఎంచుకోవాలనే నిర్ణయం అక్టోబర్ 22 నాటికి తీసుకుంటామన్నారు. మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో విస్తృత సమీక్షా స మావేశం నిర్వహించిన అనంతరం ఉత్తమ్ మీడియా తో మాట్లాడుతూ డా. బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత, చేవెళ్ల సుజల శ్రవంతి ప్రాజెక్టు,

(మిగతా 2వ పేజీలో)




## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్‌కు లైన్ క్లియర్

నవీన్ యాదవ్ ఓటరు కార్డులను పంపిణీ చేయడంతో
ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ఆయనపై కేసు నమోదు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఇవాల నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో నవీన్ వైపే సీఎం రేవంత్‌రెడ్డి మొగ్గు చూపింనట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేస్‌లో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని.. ఉప ఎన్నికలో పార్టీ గెలుపు కోసం పనిచేస్తానంటూ బొంతు రామ్మోహన్ తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. హైదరాబాద్‌లో పార్టీ బలహీనపడిందనే అంచనాల మధ్య అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికను గెలుచుకున్న ఆ పార్టీ.. జూబ్లీహిల్స్‌లోనూ గెలుపే మంత్రంగా ముందుకెళ్లనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌లు దీనిపై ఇప్పటికే ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మంత్రులు గడ్డం వివేక్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్పొరేషన్ చైర్మన్లు, సీనియర్ నేతలు రంగంలోకి దిగి పని మొదలు పెట్టారు. బీసీ అభ్యర్థిని నిలబెట్టాలనే ఆలోచనతో పార్టీ నేతలు నవీన్ యాదవ్,

(మిగతా 2వ పేజీలో)





# చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు విజయదశమి

హైదరాబాద్, వార్త మిర్రర్ : ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని హిమాయత్ నగర్ డివిజన్లో బిజెపి సీనియర్ నాయకుడు కొయ్యాడ నర్సింగ్ గౌడ్, శోభారాణి దంపతుల ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమాన్ని కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకుడు బద్దం బాల్రెడ్డి తనయుడు , బిజెపి రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, యుజిసి సభ్యుడు గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇంద్రసేనారెడ్డి హాజరై నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకుడు బాలకృష్ణ గౌడ్, బిజెపి నగర ఉపాధ్యక్షుడు పందిళ్ళ ప్రసాద్, నాయకులు నర్సింగ్ ముదిరాజ్, రాజు గౌడ్, మల్లేష్, రంజిత్, అర్జున్, భాను, అభిషేక్ యాదవ్, అనిల్ ముదిరాజ్, శివ, మల్లికార్జున్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొయ్యడ నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి వేడుకలను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.



# ఈ దశలో జోక్యం చేసుకోలేం

## గ్రూప్-1 నియామకాల వివాదంపై సుప్రీంకోర్టు ధర్మాసనం

న్యూఢిల్లీ: గ్రూప్-1 సర్వీసుల నియామకాల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మంగళవారం ఊరట లభించింది. ఈ అంశంపై దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ప్రధాన అప్పీళ్లు హైకోర్టులో ఈ నెల 15న విచారణకు రానున్నందున ఈ దశలో జోక్యం చేసుకోలేమని తెలిపింది. అయితే ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే నియామకాలన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉండాలని తేల్చిచెప్పింది. అదే సమయంలో ఆయా పోస్టుల్లో నియమితులైన వారికి ఎలాంటి సమానత్వ హక్కులు వర్తించవని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జొయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ అంశంపై వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాలని హైకోర్టుకు సూచించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల మార్కులు, ర్యాంకింగ్ జాబితాను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఈ ఏడాది సెప్టెంబర్ 9న తీర్పు ఇచ్చారు. సమాధాన పత్రాలను సరైన మోడరేషన్‌తో తిరిగి మూల్యాంకనం చేయాలని లేదా కొత్తగా మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ తీర్పును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తోపాటు ఎంపికైన కొందరు అభ్యర్థులు హైకోర్టులోని డివిజన్ బెంచ్ ముందు సవాల్ చేశారు. ఈ అప్పీళ్లను



విచారించిన డివిజన్ బెంచ్.. సింగిల్ జడ్జి తీర్పుపై స్టే విధిస్తూ సెప్టెంబర్ 24న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ప్రభుత్వం ఒకవేళ నియామకాలు చేపడితే అవి రిట్ అప్పీళ్ల తుది తీర్పునకు లోబడి ఉండాలని షరతు విధించింది. డివిజన్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ కొందరు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



# టూరిస్ట్ బస్సుపై విరిగిపడ్డ కొండచరియలు.. 15 మంది మృతి


బిలాస్‌పూర్: హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. టూరిస్ట్ బస్సుపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 15 మంది మృతిచెందారు. పలువురు గాయపడ్డారు. బస్సు శిథిలాల కింద చిక్కుకుపోయింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. బల్లూ బ్రిడ్జ్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరో ముగ్గురిని సురక్షితంగా బయటికి తీసినట్లు బిలాస్‌పూర్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలు ఉందని అధికారులు పేర్కొన్నారు. బస్సు.. హర్యానాలోని రోహ్తక్ నుంచి బిలాస్‌పూర్ సమీపంలోని ఘుమార్విన్ వైపు వెళ్తుండగా, ఝండూత అసెంబ్లీ నియోజకవర్గంలోని భలుఘాట్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదంపై ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# నల్లగొండలో మైనర్ బాలిక అనుమానాస్పద మృతి

నల్లగొండ జిల్లాలో దారుణం జరిగింది. మంగళవారం( అక్టోబర్7) నల్లగొండ పట్టణంలోని [illegible]టేట్? కాలేజీ సమీపంలో ఓ రూంలో ఇంటర్ చదువుతున్న మైనర్ బాలిక అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. బాలిక మృతిపట్ల పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. విషయం తెలుసుకున్న నల్లగొండ టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాలికది హత్యా లేక ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. బాలిక డెడ్ బాడీని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# ప్రజల జీవితాల్లో మార్పే లక్ష్యం

### ఈ గొప్ప దేశానికి సేవ చేయటం నా అదృష్టం
### గత 11 ఏళ్లలో దేశంలో గొప్ప మార్పు తీసుకొచ్చాం
### ప్రధాని నరేంద్రమోదీ వెల్లడి.. ఎక్స్‌లో వరుస పోస్టులు
### ప్రభుత్వాధినేతగా 25వ సంవత్సరంలోకి



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వాధినేతగా 24 సంవత్సరాలు పూర్తిచేసుకొని మంగళవారం 25వ సంవత్సరంలోకి అడుగు పెట్టారు. 2001 అక్టోబర్ 7న ఆయన తొలిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. దాదాపు 12 సంవత్సరాలు ఆ పదవిలో ఉన్నారు. 2014 నుంచి దేశ ప్రధానిగా కొనసాగుతున్నారు. దేశంలో ఓటమి ఎరుగని ప్రభుత్వాధినేతగా మోదీ రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఎక్స్‌లో వరుస పోస్టులు పెట్టారు. ఈ గొప్ప దేశానికి సేవ చేసే అవకాశం రావటం తన అదృష్టమని పేర్కొన్నారు. 'నా తోటి భారతీయులు నాపై చూపిస్తున్న ఆదరాభిమానాలకు, ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు. ప్రభుత్వాధినేతగా నేను 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టాను. ఈ సందర్భంగా ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నా ఈ సుదీర్ఘ ప్రయాణంలో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు స్థిర చిత్తంతో గట్టి ప్రయత్నం చేశాను. ఈ గొప్ప దేశ ప్రగతికి నా వంతు కృషి చేశాను'అని పేర్కొన్నారు.

**నిరాశ నుంచి గొప్ప స్థాయికి పయనం**

తాను 2014లో దేశ ప్రధాని పదవి చేపట్టేనాటికి దేశంలో అవినీతి, ప్రజల్లో నిరాశ, నిస్పృహ నెలకొని ఉన్నాయని.. తన 11 ఏళ్ల పదవీ కాలంలో దేశం ఆ పరిస్థితి నుంచి బయటపడి.. ఎంతో ప్రగతిపథంలో దూసుకెళ్తోందని ప్రధాని తెలిపారు. '2014 సార్వత్రిక ఎన్నికల కోసం 2013లో నన్ను బీజేపీ ప్రధాని అభ్యర్థిగా ఎన్నుకొనే నాటికి యూపీఏ ప్రభుత్వం అవినీతి, కుటిలతత్వం, విధాన వైఫల్యాలకు పర్యాయపదంగా ఉంది. అంతర్జాతీయంగా బలహీన సంబంధాలు కలిగి ఉంది. కానీ, విజ్ఞులైన భారతీయులు మా కూటమికి, మా పార్టీకి ఎన్నికల్లో అద్భుత మెజారిటీ ఇచ్చారు. గత 11 ఏళ్లలో మనమంతా కలిసి ఎంతో మార్పు తీసుకొచ్చాం. ముఖ్యంగా మన మహిళా శక్తి, యువశక్తి, అన్నదాతలు ఎంతో స్వయంసమృద్ధి సాధించారు. 25 కోట్ల మంది పేదరికం కోరల నుంచి బయటపడ్డారు. ప్రస్తుతం ప్రపంచ అద్భుత ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ పరిగణించబడుతోంది'అని ప్రధాని పేర్కొన్నారు.

# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు..

## ఆర్టికల్ 19 (1)( ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులను రక్షించబడతాయి... సుప్రీంకోర్టు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ఎంత మాత్రం సరికాదని సుప్రీంకోర్టు వాక్యాన్ని ఇచ్చింది, విమర్శనాత్మక వార్తలు రాసిన సదురు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్ కు చెందిన జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఈ పిటీషన్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రిషికేష్ రాయి, జస్టిస్ ఎస్ వి ఎన్ బట్టితో కూడిన ధర్మాసనం విచారించి ప్రజాస్వామ్య దేశంలో అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ప్రభుత్వంపై విమర్శలు చేసిన, జర్నలిస్టులపై కేసులు నమోదు చేయకూడదని తెలిపారు,

# సమ్మక్క వర్శిటీకి రూ.800కోట్లు

ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడుతూ సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు అధికంగా ఉండే ప్రాంతంలో సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ రిసెర్చ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఇది దేశంలోనే అత్యుత్తమ రీసెర్చ్ వర్సిటీగా నిలుస్తుందన్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవడానికి అవకాశం ఉందని ఆయన తెలిపారు. తెలంగాణలో హిందీ, మరాఠాతో పాటు స్థానిక భాషలనూ మెరుగుపరిచేందుకు ఈ ట్రైబల్ యూనివర్సిటీ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ఈ వర్సిటీ గురించి విభజన చట్టంలో పొందుపరచనప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన తెలిపారు. తానూ ఈ వర్సిటీని సందర్శిస్తానని, అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భరోసా ఇచ్చారు.ఇదిలాఉండగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మక సమ్మక్క-సారక్క పేరిట యూనివర్సిటీని నెలకొల్పడం తెలంగాణ ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని అన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ వర్సిటీకి ఎనిమిది వందల కోట్ల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ వర్సిటీ ద్వారా విద్యా రంగంలో తెలంగాణకు మరింత పేరు ప్రఖ్యాతులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్ : రోజంతా తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడిపోయిన భాగ్యనగర వాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఒక్కసారిగా ఉపశమనాన్నిచ్చింది. అయితే, ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. అరగంట పాటు ఏకధాటిగా దంచికొట్టిన కుండపోత వానకు నగరం అతలాకుతలమైంది. పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం కావడంతో జనజీవనం స్తంభించిపోయింది. నగరంలోని ప్రధాన కేంద్రాలైన కోఠి, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూల్‌తో పాటు రాజేంద్రనగర్, గండిపేట్ వంటి ప్రాంతాల్లో కుండపోత వర్షం నమోదైంది. దీంతో రోడ్లన్నీ చెరువులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునగడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే కీలక సమయంలో వర్షం ముంచెత్తడంతో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిలిచిపోయింది. ప్రజలు గంటల తరబడి రోడ్లపైనే నిరీక్షించాల్సి వచ్చింది. మరోవైపు, నగరంలోని గచ్చిబౌలి, రాయదుర్గం, పంజాగుట్ట, అమీర్‌పేట్‌తో పాటు పాతబస్తీలోని చార్మినార్, ఫలక్‌నుమా వంటి ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది.

# రెండేళ్లలో తుమ్మిడిహట్టి

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కాలువ (ఎస్ఎల్ బీసీ) టన్నెల్, అలాగే కాళేశ్వరం కింద మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత జాబితాలో ఉన్నాయని తెలిపా రు. మైలారం నుండి 71.5 కిలోమీటర్ల గ్రావిటీ కాలు వ,14 కిలోమీటర్ల సొరంగం ద్వారా సుందిల్లకు నీరు తరలిస్తారని, మరో మార్గం ప్రకారం మధ్యలో పం పింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఎల్లంపల్లి ద్వారా నీటిని మళ్లించడం జరుగుతుందన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాం క్ కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ప్రాజెక్టును డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. భూగర్భ ఎస్ఎల్ బీసీ టన్నెల్ తెలంగాణ నీటి పారుదల నిర్మాణంలో కీలక భాగమని, ఇది శ్రీశైలం జలాశయాన్ని కరవు ప్రాంతాలతో అనుసంధానిస్తూ 43 కిలోమీటర్ల పొడవైన టన్నెల్ ద్వారా వేల ఎకరాల వ్యవసాయ భూములకు కృష్ణా నదీ జలాలను అందించడానికి రూపొందించబడిందని చెప్పారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం జరుగుతోందన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్‌కు లైన్ క్లియర్

బొంతు రామ్మోహన్, పేర్లను పరిశీలించారు.. అయితే సీఎం రేవంత్ నవీన్ వైపే ఆసక్తి చూపించినట్లు తెలిసింది.



**జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు బిగ్ షాక్!**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ కీలక నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదైంది. నవీన్ యాదవ్ ఓటరు కార్డులను పంపిణీ చేయడంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ఆయనపై కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల షెడ్యూల్ సోమవారం విదులైన విషయం తెలిసిందే. కాగా, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న క్రమంలో నియోజకవర్గ పరిధిలో ఓటర్లకు నవీన్ యాదవ్ ఓటరు కార్డులను పంపిణీ చేశారు. దీంతో ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించారంటూ ఆయనపై అధికారులు సీరియస్ అయ్యారు. అనంతరం, దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యగా భావిస్తూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నవీన్ యాదవ్‌పై బీఎన్ఎస్ యాక్ట్‌లోని సెక్షన్ 170,171,174 ప్రజాప్రాతినిధ్య చట్టం కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. నవీన్ యాదవ్ కాంగ్రెస్‌లో కీలక నేతగా ఉన్నారు. ఇక, తాజాగా ఆయనపై క్రిమినల్ కేసు నమోదు కావడంతో అధికార పార్టీకి ఎదురుదెబ్బ తగిలినట్టు అయ్యింది.

## పోషణ మాసం సందర్భంగా అవగాహన..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 7



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మమత ఆధ్వర్యంలో అనుబంధాహార ప్రదర్శన పోషన్ వాటిక గర్భిణీ స్త్రీల గృహ సందర్శనలు వాటిపైన తల్లులకు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా సిడిపిఒ మమత, సూపర్వైజర్ సువర్ణ, స్థానికంగా దొరికే చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు రోజు ఆహారంలో తీసుకోవాలని, అనుబంధాహారం ప్రాముఖ్యత గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు..గర్భిణీ స్త్రీల ఇండ్లను గృహ సందర్శనలు చేసి వారు తీసుకునే జాగ్రత్తలు ఆహారము ఆరోగ్యము బరువు రక్తహీనత రోజు ఆహారంలో తీసుకునే ఆహార పదార్థాల పైన కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే ఆరపదార్థాలు రోజు ఆహారం లో తీసుకునవలసినని మరియు రాగులు, సజ్జలు ఆర్కలు అండ్ కొర్ర లు, జొన్నలు ఆహారంలో తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం హద్విత జన్మదిన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, చిట్టెమ్మ, విజయ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు..

## ప్లాట్ డాక్యుమెంట్లు మిస్సింగ్



కల్వకుర్తి అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:–జడ్చర్ల నుండి కల్వకుర్తి కి బస్సులో ప్రయాణిస్తుండగా చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన బాతుక అనిత,భర్త బాతుక సతీష్ ప్లాట్‌కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు తప్పిపోయినట్టు తెలిపారు. బాధితుల వివరాల ప్రకారం2024 డిసెంబర్ 12న, బాతుక సతీష్ జడ్చర్ల మండలం, బాదేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మిస్కిన్ బాబా తండ్రి: కీర్తిశేషులు మహమ్మద్ యూసుఫ్ నుండి 121 గజాల ప్లాట్ కొనుగోలు చేశారు. ఇటీవల ఆ ప్లాట్‌ను సందర్శించేందుకు జడ్చర్ల వెళ్లి తిరిగి కల్వకుర్తి కి బస్సులో వస్తుండగా, ప్లాట్‌కి సంబంధించిన ఒరిజినల్ కాగితాలు ఎక్కడో తప్పిపోయినట్లు గుర్తించారు.ఈ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినట్లయితే, దయచేసి కింద ఇచ్చిన నెంబర్లకు 76758 17346, 99513 63595 ఫోన్ చేయాల్సిందిగా కోరారు.




## భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ న్యాయవాదుల ధర్నా

### కోర్టు విధులను బహిష్కరించిన చౌటుప్పల్ బార్ అసోసియేషన్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ తరుపున న్యాయవాధులు అందరూ కలిసి చీఫ్ జస్టిస్ అఫ్ ఇండియా ( సిజెఐయాదాద్రి జిల్లా) గవాయ్ గారి పైన జరిగిన దాడిని నిరసిస్తూ ధర్నా మరియు కోర్ట్ విధులను బహిస్కరించి ఈ దాడిని న్యాయ వ్యవస్థ పైన జరిగిన దాడిగా పేర్కొంటూ న్యాయవాధులందరు కోర్ట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వారు బాల్యం వెంకటా చలం ప్రశాంగించారు.ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రర్టీ మహిపాల్ రెడ్డి, రాపోలు వేణు మాజీ ప్రెసిడెంట్ ఉడుగు శ్రీనివాస్, తాడూరి పరమేష్, జెల్ల రమేష్, బిక్ష్మయ్, అల్లి స్వాతి, జ్యోతి, శ్రీకాంత్, రాఘవేంద్ర, జంగయ్య, శ్రీశైలం, శేఖర్ తదితర న్యాయవాదులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డ్ గడప గడపకు చేరాలి డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి




భువనగిరి పట్టణ కేంద్రంలో వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధితో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధాల హామీలను ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు ప్రతి గడప గడపకు బాకీ కార్డు చేరేలా కృషి చేయాలి. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించి, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి ప్రజలకు ఉన్న బాకీలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పేలా, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఏకతాటిపై పనిచేసి విజయ డంకా మోగించాల్సిందిగా పిలుపునిచ్చారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు

### - ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండల కేంద్రంలో వాల్మీకి కమిటీ ఆధ్వర్యంలో మహర్షి జయంతి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై, వాల్మీకి మహర్షిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి భారత దేశ మహా సంస్కృతి, ధర్మ పద్ధతుల ప్రతీక ఆయన రచించిన రామాయణం మనకు నీతి, న్యాయం, ధర్మం యొక్క మార్గాన్ని చూపిస్తుంది. ఈ తరానికి వాల్మీకి ఋషి జీవితం ఒక గొప్ప పాఠం. ఇటువంటి ఉత్సవాలు మన యువతకు మన సంప్రదాయాల పట్ల గౌరవం కలిగిస్తాయి అని అన్నారు. ఈ ఉత్సవాల్లో వాల్మీకి కమిటీ అధ్యక్షుడు, సభ్యులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థులు ఉత్సాహంగా భాగస్వామ్యం కావడంతో ఉత్సవాలకు ప్రత్యేక చైతన్యం నెలకొంది.

# మెడికల్ సీటు విద్యార్థినికి ఆర్థిక అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి నియోజకవర్గం, మాడుగుల మండల పరిధిలోని కలకండ గ్రామానికి చెందిన నాయని కావేరి భర్త సత్యనారాయణ కుమార్తె ఇటీవల నిర్వహించబడిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్స్ ఎంట్రన్స్ టెస్ట్ లో అద్భుతమైన ప్రదర్శనతో ఎంబిబిఎస్ మెడికల్ సీటు సాధించింది. ఈ సందర్భంగా గ్రామస్థులు, కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.అదే సమయంలో,ఆమె సాధనను గుర్తించి, విద్యలో మరింత ముందుకు సాగేందుకు ప్రోత్సాహం ఇచ్చేలా,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ “ 15,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక మంది నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తూ, విద్యారంగంలో వెలుగు నింపే కార్యక్రమాలకు అంకితంగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలు ఉన్నత విద్యలో రాణించడం ఎంతో గర్వకారణం. నాయని కావేరి లాంటి యువతీ యువకులు, తమ కృషితో, పట్టుదలతో జీవితాన్ని మార్చుకోగలరు. ఈ రోజు ఆమె సాధించిన మెడికల్ సీటు, రేపటి తరాలకి ప్రేరణగా నిలవాలి. కల్వకుర్తి నియోజకవర్గంలో మరిన్ని ‘కేసరులు’ ఆవిర్భవించాలీ విద్యార్థులకు అండగా ఎల్లప్పుడు ట్రస్టు అండగా ఉంటుందని అన్నారు.కావేరి తండ్రి సత్యనారాయణ గారు మాట్లాడుతూ,ఈ సహాయం మాకు ఎంతో మద్దతుగా ట్రస్ట్ నిలిచిందని. మా కుమార్తె వైద్య విద్యను కొనసాగించేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఉప్పల వెంకటేష్ కి



కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దారమోని గణేష్, వీరబొమ్మ బుచ్చిబాబు, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# వివేకవర్ధిని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 7

వివేకవర్ధిని పూర్వ విద్యార్థులైన ఆర్మూరు శివకుమార్, తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా మరియు అనుపురం శ్రీకర్ జగిత్యాల టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా ఎంపికైనందుకు వివేకవర్ధిని పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ లక్ష్యాన్ని పాఠశాల స్థాయిలోనే నిర్ణయించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో, నిబద్ధతతో చదివితే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. అనుపురం శ్రీకర్ మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం పాఠశాల స్థాయిలోనే నిర్మాణమవుతుందని విద్యార్థులు చదువును కష్టం తో కాకుండా ఇష్టపడి చదివితే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వివేకవర్ధిని పాఠశాల కరస్పాండెంట్ కైరం సత్యం మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థులు గురువులను మించిన శిష్యులైనందుకు ఆనందాన్ని వ్యక్తపరిచారు...ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమేశ్వర్, ఉపేందర్, కుందారపు శ్రీనివాస్, మోర విజయ్, వెంకటేశ్వర రావు, ప్రైమరీ, హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత మన అందరి బాధ్యత..

### టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ చైర్మన్ అధికార ప్రతినిధి సామరామ్మోహన్ రెడ్డి..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని శ్రీ కృష్ణ యూత్ ప్రజల ప్రాణ భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అన్నారు శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ మంగళవారం రోజున శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం మల్కంచెరువు వద్ద రోడ్డు భద్రతపై ప్రజా అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సామ రామ్మోహన్ రెడ్డి టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ చైర్మన్, అధికార ప్రతినిధి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ,రంగారెడ్డి జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్ , రోహిత్ గౌడ్,ట్రాఫిక్ డీసీపీ మాధాపూర్,ఏసీపీ మాధాపూర్,గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు భారత్ గౌడ్ ,డీసీసీ సెక్రటరీ కె. సురేష్ గౌడ్ , శశాంక్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ..ప్రాణభద్రత కోసం హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు.ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలనీ, రోడ్డు భద్రత చర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా సామాజిక క్రమశిక్షణకు ప్రతీక అని తెలిపారు.

# గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర కు ఘన సన్మానాలు..

### డా” శేఖర్ సగరను ఘనంగా సన్మానించిన సగర మహిళా సంఘం, యువజన సంఘం, పలు జిల్లా సంఘాలు




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు, సామాజికవేత్త, ఉప్పరి శేఖర్ సగర ను ఢిల్లీలో జరిగిన అమెరికా కాలిఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ అందించిన గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న తెలంగాణ సగర రథసారధికి తెలంగాణ సగర సంఘం నాయకులు, మహిళ సగర సంఘం నాయకులు, తెలంగాణ యువజన సంఘం నాయకులు, తెలంగాణలోని పలు జిల్లాల కమిటీ నాయకులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సాగర్ ను ఘనంగా సన్మానించారు, రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ



విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, లొ నేర్చుకున్న క్రమశిక్షణ, కార్యదీక్ష, జర్నలిస్టుగా 25 సంవత్సరాల ప్రయాణంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా జర్నలిస్టు సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, తన తండ్రి దండ్రుల పేరు మీద నెలకొల్పిన బుచ్చమోల్ల వెంకటమ్మ –పరమయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గా పేద విద్యార్థులకు చేసిన సేవలు, తెలంగాణ సగర కులాన్ని జాగృతం చేయడంలో గత 11 సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలను గుర్తించి అమెరికా క్వాలిఫై గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించిందని పలువురు డాక్టర్ శేఖర్ సాగర్ ను ప్రశంసించారు

# బీసీ రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ ఆమోదించాలని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ నాయకుల నిరసన

మిర్యాలగూడ , అక్టోబర్ 7:–( వార్త మిర్రర్) బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని, అలాగే కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు,రెడ్డి జాగృతి నాయకులు కోర్టుకు పోయి రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నాలు చేయడాన్ని నిరసిస్తూ స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద కళ్లకు నల్ల గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ హైకోర్టు, సుప్రీంకోర్టులో న్యాయమైన బీసీ రిజర్వేషన్ల వాటాను అడ్డుకోవాలని రిజర్వేషన్లు వ్యతిరేకులు చూడడం చాలా సిగ్గుమాలిన విషయమన్నారు. 60 శాతం ఉన్న బీసీలు స్థానిక ఎన్నికలలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు కావడం ఇష్టం లేక పిడికెడు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మాధవరెడ్డి, గోపాల్రెడ్డిలు బీసీల నోటికాడి ముద్దను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని, అంతేకాకుండా అసెంబ్లీలో చట్టం చేసిన బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించకుండా అలాగే ఉండడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్ రజక, బీసీ యువజన నాయకులు బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్, మునుకుంట్ల లక్ష్మీనారాయణ రజక, గంట రాంబాబు యాదవ్ పాల్గొన్నారు



## ఈనెల 26 న వనస్థలిపురంలో బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

ఎల్బీనగర్,7 అక్టోబర్:రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో అర్హత కలిగిన బ్రాహ్మణ యువతీ యువకులకు ఈనెల 26న వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్ రావు నందిరాజు లక్ష్మీనారాయణలు తెలిపారు. వనస్థలిపురంలో గురుద్వారా ప్రక్కనున్న రామాలయంలో వివాహ పరిచయ వేదిక ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తులను సచివాలయనగర్, గాయత్రి భవన్ లో పొందాలని లేదా క్రింది లింక్ ద్వారా https://parichayavedika.bwagayatribhavan.org/ ఆన్ లైన్లో కూడా ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వారు వివరించారు.ఈ నెల 16 వ తేదీ లోపల దరఖాస్తు చేసుకున్న వధూవరుల వివరములతో ముద్రించిన పుస్తకం పరిచయ వేదిక రోజున అందచేయటమే గాక అదే రోజున వచ్చిన వధూవరుల కోసం స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం గూడా ఏర్పాటు చేసామని వారు వెల్లడించారు.వివాహము కానీ బ్రాహ్మణ వధూవరులు తమ తమ జీవిత భాగస్వామి కొరకు వివాహ పరిచయ వేదికను వినియోగించు కోవాలని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర రావు, నందిరాజు లక్ష్మీ నారాయణ తెలిపారు.పూర్తి వివరాలకు వేదిక కన్వీనర్ శ్రీరామగిరి చంద్ర శేఖర రావు ఫోన్ నెంబర్ నీ 9848779434 సంప్రదించాలని వారు కోరారు.

## సిజెఐపై దాడి చేయడమంటే న్యాయవ్యవస్థపైన దాడి చేయడమే

### ఎల్ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కోకన్వీనర్ రెముడాల క్రాంతి రణదీవే



మిర్యాలగూడ , అక్టోబర్ 7:- (వార్త మిర్రర్) భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై జరిగిన దాడిని భారత న్యాయ విద్యార్థి సంఘం (ఎల్ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘంరాష్ట్ర కోకన్వీనర్ రెముడాల క్రాంతి రణదీవే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం అంటే న్యాయ వ్యవస్థపైన రాజ్యాంగంపైన దాడి జరగడమని, దీన్ని తీవ్రంగా పరిగణించి సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దేశంలో కొంతమంది రాజ్యాంగానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు జరుపుతున్నారని భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాన్ని దెబ్బతీసి కల్లోలం చేయాలని వారి లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కల్లోలం సృష్టించాలనే ప్రయత్నిస్తున్న ఆర్ఎస్ఎస్ లాంటి సంఘాలను తక్షణమే రద్దు చేయాలని అలాంటి వాటికి పాటుపడే వ్యక్తులపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్ వందేళ్ళ చిహ్నంగా వంద రూపాయల కాయిన్, స్టాంపుని ఆవిష్కరించాక ఇలాంటి దాడి జరగడాన్ని ప్రధాని నరేంద్రమోడీ బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## చేసింది చెప్పండి.. చేయాల్సింది వివరించండి


### -కాంగ్రెస్ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయండి

### మహేశ్వరం నియోజకవర్గం నేతలతో కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేయలేని... చేయని ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో అందిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం, కందుకూరు మండల నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఏకకాలంలో రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు పేదలకు అందిస్తున్నామని చెప్పారు.ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారనుందని ప్రతీ ఓటర్ కు వివరించాలని కిచ్చెన్న సూచించారు. గతంలో లేని భూముల ధరలు, అందరికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు.కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చెప్పండి. ఇంకా చేయాల్సిన పనులను పూర్తి చేస్తామని ప్రజలకు వివరించాలని నాయకులకు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల కో-ఆర్డినేటర్లు, ఇన్చార్జులు, అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అవంతిపురం కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ బిక్షపతి



మిర్యాలగూడ , అక్టోబర్ 7:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం కేజీబీవీలో సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణను , విద్యార్థులకు అందించాల్సిన ఆహార పదార్థాల నాణ్యతను కూరగాయలను పరిశీలించారు. భోజన విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ సంవత్సరం మంచి ఫలితాలను సాధించేటట్లు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతి విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అందరికీ నాణ్యమైన విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలునాయక్, పాఠశాల ప్రత్యేక అధికారి పార్వతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కొమరం భీమ్ ఉద్యమ స్ఫూర్తితో ఆదివాసి విద్యార్థులు మలిదశ ఉద్యమానికి సిద్ధం కావాలి: ప్రొ. ఆప్కా నాగేశ్వరరావు, ప్రొ.మధుకర్, విద్యార్థి నేత సాగబోయిన పాపారావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 7 ...ఆదివాసి విప్లవ వీరుడు కొమరం భీమ్ ఉద్యమ స్ఫూర్తితో ఆదివాసి విద్యార్థులు మలిదశ పోరాటానికి సిద్ధం కావాలని ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరరావు, ప్రొఫెసర్ మధుకర్, ఎఫ్ సి ఐ డిపార్ట్మెంట్ అధికారి మెస్రం నాగ్ రావు, ఆదివాసి పరిశోధక విద్యార్థి సాగబోయిన పాపారావు పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో ఆదివాసీ వీరుడు కొమరం భీం గారి 85వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులు అనంతరం మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల పోరాట యోధుడు కొమరం భీం అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడి వీరమరణం పొంది ఆదివాసి ప్రజల చరిత్ర ప్రపంచానికి చాటి చెప్పిన ధీరుడు అని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తితో నేటి తరం ఆదివాసి విద్యార్థులు, యువత ఆదివాసీ ప్రజల హక్కుల రక్షణ, ఆత్మగౌరవ పోరాటాలలో అగ్రభాగంలో నిలవాలని పేర్కొన్నారు. అడవి బిడ్డల హక్కుల కోసం జోడేఘాట్ అడవులను ఆవాసాలుగా మలుచుకుని 12 ఆదివాసి గూడెలను ఐక్యం చేసి నిజాం సర్కార్ కు కునుకు లేకుండా చేసిన గెరిల్లా పోరాట యోధుడు కొమరం భీమ్ పోరాట చరిత్రను గుర్తు చేశారు. కొమరం భీమ్ నినాదం జల్, జంగల్, జమీన్, మావా నాటే మావ రాజ్ అమలయంతేవరకు ఆదివాసీ ప్రజలు అలుపెరగని పోరాటం చేయాలని, అందుకు ఆదివాసి ప్రజలకు మద్దతుగా సబ్బండ వర్గాల ప్రజలు సపోర్ట్ చేయాలని కోరారు. ఆదివాసులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు ఆదివాసి ప్రజలకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆదివాసి విద్యార్థులు మడవి అజయ్, దుర్వా హరిదాస్, వాగ్దేవ్, భావన, జగదీర్ రావు, శేఖర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధులకు యశోద ఆసుపత్రిలో చికిత్సలు

### -డాక్టర్ రంజిత్ కుమార్ కన్సల్టెంట్ ఎండో వాస్క్యులర్స్ సర్జన్!!





దేవరకొండ అక్టోబర్ 07 వార్త మిర్రర్ :అరుదైన వ్యాధులకు అతి తక్కువ ఖర్చులతో హైదరాబాద్ మలక్ పెట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్న అధునాతనమైన ట్రామా వాస్క్యులర్ ఆర్థోపెడిక్ ప్లాస్టిక్స్ సర్జరీ సేవలు, క్రిటికల్ కేర్ సమగ్ర పునరస వైద్య సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు దేవరకొండ పట్టణంలో యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఎక్కడలేని విధంగా యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అనేక రకములైన చికిత్సలకు అదునాతనమైన పరికరాలతో అతి తక్కువ ధరలకే సర్జరీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఈ మధ్యకాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ వాళ్లకు చేతులు కాళ్లకు ప్రధాన రక్తనాళాలు అనుబంధ రక్తనాళాలు తెగిపోతే చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది! రక్తప్రసన్న ఆగిపోవడం వల్ల అవయాల్లో కండరాలు నరాలు మాంసం తీవ్రంగా దెబ్బతింటాయి, ప్రమాదము జరిగిన ఆరు గంటల్లోపు రోగిని వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకు రాగలిగితే శాశ్వతంగా వైకల్యాన్ని, ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు, అలాంటి సమయంలో నిపుణులైన మలక్ పేట్ యశోద వైద్య బృందం ఆగ మేఘాల మీద స్పందించి సమస్యను గుర్తించి వీలైనంత త్వరగా ఆపరేషన్ చేసి రోగి ప్రాణాలను కాపాడ కలుగుతారని ఆయన తెలిపారు, ఇటీవల జూన్ మాసంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నల్గొండ జిల్లా పెద్ద పీఏ పల్లి మండలం చింతల్ తండా కు చెందిన రామవత్ రమేష్ పదహారేళ్ల యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై తన ఎడమచేతి బోను విరిగి రక్తనాళాలు తెగిపోయాయి అతని 6 గంటల తర్వాత ఆలస్యంగా హైదరాబాదులోని మలక్ పేట యశోద ఆసుపత్రికి తీసుకువచ్చారు, ప్రమాదం జరిగిన తర్వాత మొదటి ఆరు గంటల్లో చాలా కీలకమైన కాలమని ఆయన తెలిపారు, ఈ లోగా రోగిని ఆసుపత్రికి తీసుకురాగలిగితే నష్టాన్ని వీలైనంత నివారించవచ్చని కానీ ఈ కేసులో ఆ కాలం దాటిపోయినది రోగి ఎడమ చేయికి రక్త ప్రసన్న పూర్తిగా ఆగిపోయింది అతని చేతిలో ప్రధాన రక్తనాళంతో పాటు దానికి అనుసంధానమైన ఉన్న మరో రెండు ముఖ్యమైన నాళాలు కూడా తెగిపోయి ఇబ్బంది పడుతున్న రమేష్ ను డాక్టర్ల బృందం సిటీ పెరిఫెరెల్ ఎంజియోగ్రామ్ ద్వారా దానిని వైద్యులు గుర్తించి శాస్త్ర చికిత్స ద్వారా రోగి చేతికి రక్తప్రసరణ రక్త ప్రసరణ జరిగే విధంగా రక్తనాళాలను అతికించి మాంసం పొర ఫ్లాఫ్ భాగం కలిసిపోయే విధంగా దాని మీద అమర్చిన చర్మం గ్రాఫ్ కూడా చక్కగా అతుక్కునే విధంగా శాస్త్ర చికిత్సర నయం చేశారు, తర్వాత చేతిని కాపాడేందుకు బయట నుండి అమర్చిన ఇనుప పరికరాన్ని కూడా తొలగించి ఈ కేసులో నిపులైన యశోద మలక్పేట వైద్య బృందం రోగి చేతిని ప్రాణాన్ని కాపాడగలమని ఆయన తెలిపారు, ఇలాంటి కేసులులో రోగిని కాపాడినప్పుడే డాక్టర్లకు తృప్తినిస్తాయని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఎం ఇవి చంద్రమౌళి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రఫుల్ కిలార్, జనరల్ పిజీషన్ గుత్తా శశిధర్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ సిదుర, సీనియర్ మేనేజర్ ఏ వాసు కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే కునంనేని కి కోరిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర

### న్యాయం చేస్తానని సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి అనిశెట్టి బిక్షపతి సగర గారికి 02/10/2025 గురువారం నాడు రాత్రి రోడ్డు ప్రమాదం పాత కొత్తగూడెం నుంచి ద్విచక్రం వాహనం పై వెళ్తుండగా సింగరేణి మెయిన్ హాస్పిటల్ వద్ద బోర్వెల్ లారీ డికొట్టడంతో ప్రమాదంలో బిక్షపతి సగర కు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థనికులు ఓ ప్రైవేట్ అస్పత్రిలో చేర్పించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బిక్షపతి సగరనులి మంగళారం కొత్తగూడ లోని హస్పత్రి లో పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర స్థానిక శాసన సభ్యులు కునంనేని సాంబశివరావు తో ఫోన్ లో మాట్లాడి బిక్షపతి సాగర్ హస్పత్రి లో మెరుగైన వైద్యం కోసం ప్రమాదానికి కారణమైన బోరెవెల్ యజమాని వద్ద మాట్లాడి న్యాయం చేయాలని కోరడం జరిగింది. శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు గారు సానుకూలంగా స్పందిస్తూ బిక్షపతి సగర కు న్యాయం చేయడానికి సదరు బోరెవెల్ యజమానితో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. బిక్షపతి సగర ను పరామర్శించిన వారిలో సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యంసగర, ఉపాధ్యక్షులు పెద్ద బుద్దుల సతీష్ సగర,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర,జిల్లా అధ్యక్షులు కోడిపాక మల్లేష్ సగర, గుంటి శ్రీనివాస్ గారు, గాండ్ల



సురేష్ , గుంటి కుమారస్వామి,అనిశెట్టి సతీష్, ఓంప్రకాష్ , గండికోట కిరణ్ గారు,గుంటి కృష్ణ , గండికోట వెంకటేశ్వర్లు, నారాయణమ్మ మరియు కురిమిడ్ల స్వరూప మరియు మహిళలు,యువత,సగర సంఘం సభ్యులు పాల్గొన్నారు

## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 07 వార్త మిర్రర్ :గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన దేవరకొండ 'ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా' పున్న శ్రీజన్,మాకం అఖిల్, తుటిక జయ, సాయి కార్తిక్ విద్యార్థులను, కరాటే మాస్టర్ టి.చైతన్య ను మంగళవారం నాడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శాలువాతో సత్కరించి,అభినందించి,శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "దేవరకొండ ప్రాంతం నుండి ప్రపంచ రికార్డు స్థాయిలో విజయాలు సాధించడం మనందరికీ గర్వకారణం. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు, అంకితభావంతో శిక్షణ ఇచ్చిన చైతన్య మాస్టర్ దేవరకొండ పట్టణానికి ఎంతో గౌరవాన్ని తీసుకువచ్చారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ అకాడమీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

### విలువైన బంగారు వస్తువులు స్వాధీనం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 7 ...

ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు వస్తువులు, నగదు ను చోరీ చేసిన ఓ దొంగను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేసి అతని నుంచి బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను ఓయూ ఏసీపి జగన్, ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు మంగళవారం వెల్లడించారు. తార్నాక స్ట్రీట్ నెంబర్ వన్ లో నివాసముండే ఓ వ్యక్తి తన కుమారుడు, కోడలును శంషాబాద్ ఎయిర్పోర్టులో గత నెల 27 రాత్రి డ్రాప్ చేసి వచ్చారు. ఇంటికి చేరుకున్న అనంతరం వారు గదిలో ఉన్నప్పటికిని ఓ వ్యక్తి ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉండాల్సిన 14 తులాల బంగారు వస్తువులతోపాటు రూ.10,000 నగదును చోరీ చేసి పారిపోయాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించి చోరీకి పాల్పడిన నాచారం కు చెందిన ఫిజియోథెరపిస్ట్ మర్నేని బాల ధీరజ్ (30) ను అరెస్ట్ చేసి చోరీకి పాల్పడిన వస్తువులను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు ఈ మేరకు ఓయూ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని నిరసిస్తూ కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

మిర్యాలగూడ , అక్టోబర్ 7:-( వార్త మిర్రర్) భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయిపై దాడిని నిరసిస్తూ స్థానిక కోర్టు సముదాయంలోని ఐదు కోర్టుల విధులను న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరించారు. దీంతో ఐదో అదనపు జిల్లా కోర్టు, సబ్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో పనులు స్థంభించాయి. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఎ. భూపతిరెడ్డి, సభ్యులు భవాని, సాయికుమార్ యాదవ్, ఎండి. ఇబ్రహీం, గంగాధర్, మస్తాన్, కస్తూరి నాగేందర్, మల్లేపల్లి లక్ష్మణ్, కిరణ్ రెడ్డి, తక్కేళ్లపల్లి శ్రీనివాస్, సుండీ శ్రీనివాస్, న్యాయవాదులు, ఇండియన్ లాయర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.





## అశ్రు నయనాల మధ్య మాజీ కౌన్సిలర్ రామకృష్ణ అంత్యక్రియలు

మిర్యాలగూడ అక్టోబర్ 7:-( వార్త మిర్రర్) గుండెపోటుతో మరణించిన మాజీ మునిసిపల్ కౌన్సిలర్ బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యుడైన గంధం రామకృష్ణ అంత్యక్రియలు అశ్రు నయనాల మధ్య మంగళవారం నిర్వహించారు. పట్టణం రాం నగర్ లోని ఆయన నివాసం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బంధువులు మిత్రులు భారీగా రాగా అంతిమ యాత్ర నల్లగొండ రోడ్డు, రాజీవ్ చౌక్ సాగర్ రోడ్డు, హనుమాన్ పేట సాగర్ రోడ్డు గుండా షాబునగర్, తాళ్లగడ్డ హిందు స్మశానవాటికకు చేరుకొని అంత్యక్రియలు పూర్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరు బాలు, పొదిలా శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బెజ్జం సాయి, శేఖర్ రెడ్డి, ఎండి.జానీ, పాతూరి ప్రసాద్, ఎల్.రవినాయక్, యాదగిరి, ఎండి.మొయిజ్, బసవయ్య గౌడ్, పాతూరి శరత్, ఎండి.సలీం, నరేందర్ గౌడ్, సిద్ధూనాయక్, షేక్ అఝురుద్దీన్, ఆరిఫ్, నాగునాయక్, జి. జానకిరరాంరెడ్డి, బూడిద సైదులు, ఎండి.అలీం, ఉబ్బపల్లి కాశయ్య, మాలి కాంతారెడ్డి బిఎల్ఆర్ బ్రదర్స్.

## జస్టిస్ గవాయ్ పై దాడికి ప్రయత్నించిన దుండగున్నీ కఠినంగా శిక్షించాలి.

## జిల్లా అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం. బోయ రాములు.



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 07

భారత న్యాయ వ్యవస్థకు గుండెకాయ లాంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా బాధ్యతలు నిర్వహిస్తున్న జస్టిస్ గవాయిపై రాకేష్ కిషోర్ అనే దుండగుడు దాడికి ప్రయత్నించడం క్షేమించారాని నేరంగా భావించి అట్టి దుండగులను కఠినమైన శిక్ష విధించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు డిమాండ్ చేశారు.ఇలా దాడికి ప్రయత్నించడం భారత రాజ్యాంగాన్ని, న్యాయ వ్యవస్థను కించపరచడానికి కుట్ర పన్నట్టుగా భావించాల్సి వస్తుందని తెలియజేశారు.ఇట్లాంటి దుశ్చర్య యావత్ భారతదేశ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాలను కించపరిచినట్లుగా భావించాల్సి ఉంటుందని కాబట్టి వెంటనే ఆ దుండగుని పై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది.



## మూగ చెవిటి వ్యక్తి మృతదేహం లభ్యం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 7... ఇంటి నుంచి తప్పి పోయిన ఓ వ్యక్తి శవమై లభ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హబ్సిగూడలోని పీ అండ్ టి కాలనీకి చెందిన ఖధీర్(20) మూగ, చెవిటి వ్యక్తి. ఈ నెల 4న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీనిపై ఓయూ పీఎస్లోలో ఇప్పటికే మిస్సింగ్ కేసు నమోదైంది. కాగా తప్పిపోయిన వ్యక్తి పీ అండ్ టీ వెనకాల ఉన్న చెరువు వద్ద కాలువలో శవంగా పడి ఉన్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక సంస్థలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలి...

### డాక్టర్ జి మనోహర్ రెడ్డి..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 07భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల రిక్కల సతిరెడ్డి ఫంక్షన్ హాల్ లో మునుగోడు నియోజకవర్గం స్థానిక సంస్థల సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ జి మనోహర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొన్నారు.డాక్టర్ జి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో ఏడు జడ్పిటిసి 7 ఎంపీపీ 72 ఎంపీటీసీలకు పోటీ చేయడానికి అభ్యర్థులను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మునుగోడు మండలం నుండి భారతీయ జనతా పార్టీలోకి భీంస కృష్ణ సాఫ్ట్వేర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి యాదవ కుల సంఘ అధ్యక్షులని పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది.ఈ ఎలక్షన్ లో కాంగ్రెస్ వైఫల్యాలను ఇంటింటా ప్రచారం చేస్తూ భారతీయ జనతా పార్టీ ప్రచారంలో ముందుండి ప్రతి ఒక్క కార్యకర్త భారతీయ జనతా పార్టీ నాయకులను గెలిపించుకునే దిశగా పయనించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాగ చంద్రశేఖర్ రెడ్డి, భాచనగోని దేవేందర్, బిక్షం గౌడ్, అశోక్,కడారి కల్పన,సూర్వి రాజు గౌడ్,పందుల సత్య గౌడ్, పెంబల జానయ్య, రావుల ఎల్లప్ప, రాజేందర్ నాయక్, ఆంజనేయులు,పాలకూర్ల జంగయ్య గౌడ్,గుజుల సురేందర్ రెడ్డి, భవనం మధుసూదన్ రెడ్డి, రమణ గోని శంకర్, ఉడుగు యాదయ్య గౌడ్,



బత్తుల జంగయ్య గౌడ్, చినూకని మల్లేష్ యాదవ్,పోతురాజు సాయిలు, దుర్గ కృష్ణ,గాయత్రి, రమేష్ గౌడ్, సిల్వర్ దుర్గయ్య,అశోక్,దిండు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..




## హక్కులు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి ఏసీపి జగన్

నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అభినందించిన ఎసిపి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 7 ....ఇటీవల ఎన్నికైన నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఎసిపి జగన్ అభినందించారు. మంగళవారం ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు రాజు నేతృతంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గణేష్, కిరణ్ సమక్షంలో క్లబ్ సభ్యులు ఏసీపి కార్యాలయంలో ఏసీపి జగన్, ఉస్మానియా యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులను ఏసీపి జగన్ శాలువతో సత్కరించి అభినందించి మాట్లాడారు. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా ప్రజా సమస్యలపై దృష్టి చారించి ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. హక్కులు చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. చట్టాలు తెలిసినప్పుడే ప్రశ్నించగలుగుతారని అప్పుడే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు విశ్వం గౌడ్, రాజు, పనింద్ర చారి, జాఫర్, విజయ్, తిరుమల్ రెడ్డి, వెంకట్, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## దేశద్రోహిగా పరిగణించి కఠినంగా శిక్షించాలి. -కట్టెల లింగస్వామి...



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 07 భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సిజెఐ ) జస్టిస్ గవాయ్ పై సనాతన ధర్మం పేరుతో దాడి చేసిన మతోన్మాది రాకేష్ కిషోర్ ని దేశద్రోహిగా పరిగణించి కఠిన శిక్ష విధించాలని జూనియర్ అడ్వకేట్ కట్టెల లింగస్వామి ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.హిందూ మతోన్మాదం భారతదేశంలో రాజ్యాంగాన్ని తొలగించి మనుధర్మాన్ని తీసుకురావాలని చూస్తుంది. అందులో భాగమే ఈ దాడులు అని ఆయన అన్నారు.ప్రతిరోజూ హిందూ ధర్మం పేరుతో దేశంలో ఎక్కడో ఒకచోట ఈ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి.దేశవ్యాప్తంగా ఉన్న దళితులపై, స్త్రీలపై, మైనార్టీలపై రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయి.ఈ మతోన్మాదులు నేడు ఏకంగా అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి తెగబడ్డారంటే, ఈ మతోన్మాదులు ఎంతకు బరి తెగించారో అర్థమైతుందన్నారు. దళితులపైన మైనార్టీలపైన తిండి పేరుతో దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తూ దేశంలో అలజడులను సృష్టిస్తున్నారన్నారు.ఈ రోజు దేశ ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి బరితెగించారన్నారు.ఈ దాడి భారత న్యాయ వ్యవస్థ పైన, మరియు భారత రాజ్యాంగం పైన దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఇలాంటి మతోన్మాదులను దేశద్రోహులుగా గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అంతర్జాతీయ మార్కెట్‌కే షాకిచ్చిన దేశం.. దీని ప్లాన్ తెలిస్తే వెంటనే గోల్డ్ కొంటారు

ఈ సంవత్సరం బంగారం ధరలు ఏకంగా 40 సార్లు ఆల్‌టైమ్ హైకి చేరుకోవటం కొనసాగుతున్నాయి. ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు చేస్తున్న భారీ కొనుగోళ్లు. గత 28 నెలల్లో, సెంట్రల్ బ్యాంకులు 27 సార్లు బంగారం కొనుగోలు చేశాయి. ఆగస్టు నెలలో సెంట్రల్ బ్యాంకులు కొన్న మొత్తం 15 టన్నుల బంగారంలో, ఒక ముస్లిం దేశం ఒక్కటే సగానికి పైగా బంగారం కొనుగోలు చేసింది. ఆ దేశం కజకిస్తాన్ ఇది 8 టన్నుల బంగారం కొనుగోలు చేసి, మొత్తం నిల్వలను 308 టన్నులకు పెంచుకుంది.ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలను పెంచుకుంటూ ఉన్నాయి. యుఎస్ డాలర్‌పై ఆధారపడటం తగ్గించటం ప్రధాన లక్ష్యం. బంగారం ధరలు పెరుగుతూ, ఈ సంవత్సరం రికార్డులు సృష్టిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం ప్రపంచ దేశాల సెంట్రల్ బ్యాంకుల నిరంతర కొనుగోళ్లు. గత 28 నెలల్లో, సెంట్రల్ బ్యాంకులు 27 సార్లు బంగారం కొన్నాయి. కజకిస్తాన్ సంచలనం: ఆగస్టులో సెంట్రల్ బ్యాంకులు మొత్తం 15 టన్నుల బంగారం కొన్నాయి. ఇందులో కజకిస్తాన్ ఒక్కటే 8 టన్నులు కొనుగోలు చేసింది. ఆ దేశం మొత్తం బంగారం నిల్వలు 308 టన్నులకు చేరాయి. బుల్గేరియా, టర్కీ, చైనా లాంటి దేశాలు కూడా చెర 2 టన్నుల బంగారం కొన్నాయి.చైనా కొనుగోళ్ల జోరు: చైనా సెంట్రల్ బ్యాంక్ వరుసగా పదో నెల కూడా బంగారం కొనుగోలు కొనసాగించింది. చైనా అధికారిక బంగారు నిల్వలు మొదటిసారి 2,300 టన్నులు దాటాయి.అత్యధిక నిల్వలు ఉన్న దేశాలు: ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు యునైటెడ్ స్టేట్స్ వద్ద ఉన్నాయి (8,133 టన్నులు). గత 25 ఏళ్లుగా ఈ నిల్వలు దాదాపు మారలేదు.యుఎస్ (8,133 టన్నులు) మొదటి స్థానంలో ఉంది.ఆ తర్వాత జర్మనీ (3,350 టన్నులు), ఇటలీ (2,452 టన్నులు), ఫ్రాన్స్ (2,437 టన్నులు), రష్యా (2,330 టన్నులు), చైనా (2,301 టన్నులు) ఉన్నాయి.స్విట్జర్లాండ్ (1,040 టన్నులు), జపాన్ (846 టన్నులు), భారతదేశం (840 టన్నులు), టర్కీ (837 టన్నులు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. కొనుగోలుకు ప్రధాన కారణం: ఉక్రెయిన్ యుద్ధం తర్వాత, అనేక దేశాలు యుఎస్ డాలర్‌పై ఆధారపడటం తగ్గించుకోవటానికి ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగానే తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయి. ఇదే బంగారం ధర పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉంది. గమనిక: ఈ వార్త మార్కెట్ నివేదికలు, అధికారిక డేటా ఆధారంగా ఇవ్వబడింది. బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోండి.అంతర్జాతీయ మార్కెట్‌కే షాకిచ్చిన దేశం.. దీని ప్లాన్ తెలిస్తే వెంటనే గోల్డ్ కొంటారు%ొఈ సంవత్సరం బంగారం ధరలు ఏకంగా 40 సార్లు ఆల్‌టైమ్ హైకి చేరుకోవటం కొనసాగుతున్నాయి. ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు చేస్తున్న భారీ కొనుగోళ్లు. గత 28 నెలల్లో, సెంట్రల్ బ్యాంకులు 27 సార్లు బంగారం కొనుగోలు చేశాయి. ఆగస్టు నెలలో సెంట్రల్ బ్యాంకులు కొన్న మొత్తం 15 టన్నుల బంగారంలో, ఒక ముస్లిం దేశం ఒక్కటే సగానికి పైగా బంగారం కొనుగోలు చేసింది. ఆ దేశం కజకిస్తాన్ . ఇది 8 టన్నుల బంగారం కొనుగోలు చేసి, మొత్తం నిల్వలను 308 టన్నులకు పెంచుకుంది. ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలను పెంచుకుంటూ ఉన్నాయి. యుఎస్ డాలర్‌పై ఆధారపడటం తగ్గించటం ప్రధాన లక్ష్యం. బంగారం ధరలు పెరుగుతూ, ఈ సంవత్సరం రికార్డులు సృష్టిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం ప్రపంచ దేశాల సెంట్రల్ బ్యాంకుల నిరంతర కొనుగోళ్లు. గత 28 నెలల్లో, సెంట్రల్ బ్యాంకులు 27 సార్లు బంగారం కొన్నాయి.కజకిస్తాన్ సంచలనం: ఆగస్టులో సెంట్రల్ బ్యాంకులు మొత్తం 15 టన్నుల బంగారం కొన్నాయి. ఇందులో కజకిస్తాన్ ఒక్కటే 8 టన్నులు కొనుగోలు చేసింది. ఆ దేశం మొత్తం బంగారం నిల్వలు 308 టన్నులకు






చేరాయి. బుల్గేరియా, టర్కీ, చైనా లాంటి దేశాలు కూడా చెర 2 టన్నుల బంగారం కొన్నాయి.చైనా కొనుగోళ్ల జోరు: చైనా సెంట్రల్ బ్యాంక్ వరుసగా పదో నెల కూడా బంగారం కొనుగోలు కొనసాగించింది. చైనా అధికారిక బంగారు నిల్వలు మొదటిసారి 2,300 టన్నులు దాటాయి.అత్యధిక నిల్వలు ఉన్న దేశాలు: ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు యునైటెడ్ స్టేట్స్ వద్ద ఉన్నాయి (8,133 టన్నులు). గత 25 ఏళ్లుగా ఈ నిల్వలు దాదాపు మారలేదు.యుఎస్ (8,133 టన్నులు) మొదటి స్థానంలో ఉంది.ఆ తర్వాత జర్మనీ (3,350 టన్నులు), ఇటలీ (2,452 టన్నులు), ఫ్రాన్స్ (2,437 టన్నులు), రష్యా (2,330 టన్నులు), చైనా (2,301 టన్నులు) ఉన్నాయి.స్విట్జర్లాండ్ (1,040 టన్నులు), జపాన్ (846 టన్నులు), భారతదేశం (840 టన్నులు), టర్కీ (837 టన్నులు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.కొనుగోలుకు ప్రధాన కారణం: ఉక్రెయిన్ యుద్ధం తర్వాత, అనేక దేశాలు యుఎస్ డాలర్‌పై ఆధారపడటం తగ్గించుకోవటానికి ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగానే తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయి. ఇదే బంగారం ధర పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉంది. గమనిక: ఈ వార్త మార్కెట్ నివేదికలు, అధికారిక డేటా ఆధారంగా ఇవ్వబడింది. బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోండి.

# రతన్ టాటా మరణం తర్వాత టాటా సామ్రాజ్యంలో విభేదాలు.. కేంద్రం జోక్యం అందుకేనా?

టాటా గ్రూప్‌లో 26 లిస్టెడ్ కంపెనీలు సహా అనేక కంపెనీలు ఉన్నాయి. వీటిని టాటా సన్స్ అనే కంపెనీ నియంత్రిస్తుంది. ఇది హోల్డింగ్ కంపెనీ. అన్ని టాటా కంపెనీలు కూడా దాని ప్రత్యక్ష నియంత్రణలో ఉన్నాయి. ఇప్పుడు టాటా కుటుంబంలో అనేక.. టాటా గ్రూప్ ప్రపంచంలోని అతిపెద్ద సంస్థలలో ఒకటి. రతన్ టాటా మరణం తరువాత టాటా కంపెనీలకు వారసులు ఎవరు అనే దానిపై గందరగోళం నెలకొంది. టాటా ట్రస్ట్ చైర్మన్ కావడం ద్వారా నోయెల్ టాటా స్వయంగా టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని చేపట్టారు. ఇప్పుడు ఈ సామ్రాజ్యంలో చీలిక పెరుగుతోంది. టాటా ట్రస్ట్ ట్రస్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. అక్టోబర్ 10న టాటా ట్రస్ట్ బోర్డు సమావేశం జరుగుతుంది. దేశంలోనే అత్యంత విలువైన ఈ గ్రూప్‌లో ఆధిపత్య పోరు మొదలైనట్లు చెబుతున్నారు నిపుణులు. అందుకే కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకునే పరిస్థితి వస్తోందనీ వార్తలొస్తున్నాయి.టాటా గ్రూప్‌లో చీలికకు కారణం ఏమిటి?టాటా గ్రూప్ విభజనను అర్థం చేసుకునే ముందు దాని నిర్మాణాన్ని అర్థం చేసుకోవడం మంచిది. టాటా గ్రూప్‌లో 26 లిస్టెడ్ కంపెనీలు సహా అనేక కంపెనీలు ఉన్నాయి. వీటిని టాటా సన్స్ అనే కంపెనీ నియంత్రిస్తుంది. ఇది హోల్డింగ్ కంపెనీ. అన్ని టాటా కంపెనీలు కూడా దాని ప్రత్యక్ష నియంత్రణలో ఉన్నాయి. ఇప్పుడు టాటా కుటుంబంలో అనేక ట్రస్టులు ఉన్నాయి. అవన్నీ కలిసి టాటా ట్రస్టులను ఏర్పరుస్తాయి. ఇది టాటా కంపెనీల హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో 66% వాటాను కలిగి ఉంది. అందువలన టాటా ట్రస్టులు మొత్తం టాటా వ్యాపారంపై నిర్ణయాత్మక పవర్‌ని కలిగి ఉన్నాయి. అయితే రతన్ టాటా మరణం తర్వాత గ్రూప్‌లో చీలిక ఏర్పడింది. లక్షల కోట్ల పారిశ్రామిక సామ్రాజ్యం భవిష్యత్తు ఏమిటి? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.ఇది కూడా చదవండి:ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. పాఠశాలల సమయ వేళల్లో మార్పులు

